


## ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి

3

జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
గురువారం 11-9-2025 పేజీలు : 12

# జీఎస్టీ తగ్గింపుతో... తగ్గనున్న వాహనాల ధరలు




సిరిసిల్ల, సెప్టెంబరు 10: కేంద్ర ప్రభుత్వం పలు రకాల వస్తువులపై జీఎస్టీ తగ్గించడంతో వాహనాల ధరలు సైతం తగ్గనున్నాయి. ఒక్కో వస్తువుపై కనీసం ఐదు శాతం నుంచి గరిష్టంగా 15 శాతం వరకు జీఎస్టీ తగ్గించడంతో ముఖ్యంగా వాహనాల ధరలు పెద్దమొత్తంలో తగ్గనున్నాయి. దీంతో కొత్తగా ద్విచక్ర వాహనాలు, కార్లు కొనుగోలు చేద్దామనుకుంటున్న కస్టమర్లు కొత్త జీఎస్టీ స్లాబులు అమల్లోకి వచ్చేదాక వేచి ఉండాలనే నిర్ణయంతో ఉన్నారు. ఈ కారణంగా ప్రస్తుతం కొనుగోళ్లలేక వివిధ వాహనాల షోరూంలు వెలవెలబోతున్నాయి. ప్రతీ వాహనంపై రెండు శాతం ట్యాక్స్ పెంచుతున్నట్టు ఆగస్టు 13న రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. దీంతో ఆ రోజు నుంచే కొనుగోళ్లపై ప్రభావం కనిపించిందని షోరూం నిర్వాహకులు చెబుతున్నారు.

## ఇసుక మాఫియా ఆగడాలకు దళితులు బలయ్యారు

అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళతో రేవంత్ రెడ్డి సర్కార్ ముందుకెళ్తుంది



4 లో..

## పనితీరు మెరుగు కాకపోతే కఠిన చర్యలు

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

అంగన్వాడి సూపర్వైజర్ల పనితీరు పై తీవ్ర ఆగ్రహం

సంక్షేమ శాఖ పని తీరు పై సమీక్ష చేసిన జిల్లా కలెక్టర్

2 లో..



# పనితీరు మెరుగు కాకపోతే కఠిన చర్యలు

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**అంగన్వాడి సూపర్వైజర్ల పనితీరు పై తీవ్ర ఆగ్రహం**

**సంక్షేమ శాఖ పని తీరు పై సమీక్ష చేసిన జిల్లా కలెక్టర్**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,(ప్రజాజ్యోతి), సెప్టెంబర్-10:** జిల్లాలోని అంగన్వాడి సూపర్వైజర్లు పనితీరు మెరుగు కాకపోతే కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష హెచ్చరించారు. బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంక్షేమ శాఖ పని తీరు పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ జిల్లాలోని అంగన్వాడీ కేంద్రాలు నిబంధనల ప్రకారం పనిచేసేలా పర్యవేక్షించాలని కలెక్టర్ అంగన్వాడి సూపర్వైజర్ లను ఆదేశించారు. క్షేత్రస్థాయి తనిఖీల సందర్భంగా అంగన్వాడీ కేంద్రాల పనితీరు పై తీవ్ర అసంతృప్తితో ఉన్నట్లు కలెక్టర్ స్పష్టం చేస్తూ నిర్లక్ష్యంగా పనిచేస్తున్న సూపర్వైజర్ల పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. అంగన్వాడీ కేంద్రం పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. అంగన్వాడీ కేంద్రాలలో పిల్లల సంఖ్య పెరిగేలా చర్యలు చేపట్టాలని, ప్రతి అంగన్వాడి కేంద్రంలో కనీసం 15 మంది పిల్లలు ఉండేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. అంగన్వాడి కేంద్రాలకు వచ్చే పాలు, కోడిగుడ్లు, పప్పు దినుసులు, ఇతర ఆహార పదార్థాలు సరిగ్గా స్టోర్ చేయాలని అన్నారు. అంగన్వాడి కేంద్రం నుంచి అందించే ఆహార పదార్థాల నాణ్యతను రెగ్యులర్ గా చెక్ చేయాలని, ఎట్టి పరిస్థితుల్లో పాడైన ఆహార పదార్థాలు పిల్లలకు లేదా గర్భిణీ మహిళలకు ఇవ్వడానికి వీలు లేదని కలెక్టర్ స్పష్టం చేశారు .గత 10 నెలలుగా అంగన్వాడి కేంద్రాల నిర్వహణపై పలు మార్లు సమావేశాలు నిర్వహించి సూచనలు జారీ చేసినప్పటికీ, క్షేత్రస్థాయి పరిస్థితులలో మార్పు రావడం లేదని కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సక్రమంగా పనిచేయాలని ఉద్దేశం ఉంటే పెద్దపల్లి జిల్లాలో కొనసాగాలని లేని పక్షంలో సెలవుపై వెళ్లాలని కలెక్టర్ సూపర్వైజర్లకు సూచించారు. అంగన్వాడి కేంద్రాలలో ఇకనైనా మార్పు రాని పక్షంలో సంబంధిత సూపర్ వైజర్ల పై కఠిన చర్యలు తీసుకుంటానని కలెక్టర్ హెచ్చరించారు. అంగన్వాడీ టీచర్లు, సూపర్ వైజర్ల పనితీరు మెరుగు పరిచేలా సిడిపిఓ రెగ్యులర్ మానిటరింగ్ చేయాలని కలెక్టర్ సూచించారు. అంగన్వాడి కేంద్రాల స్థితిగతులను పరిశీలిస్తే అధికారులు జిల్లా కేంద్రం నుంచి పర్యవేక్షిస్తున్నారని తెలుస్తుందని, ఈ పద్ధతి మారాలని సూపర్వైజర్ స్థాయిలో పర్యవేక్షణ జరగాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రతివారం అంగన్వాడీ టీచర్ల సూపర్వైజర్ల పని తీరును పరిశీలిస్తానని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి వేణుగోపాల్ రావు, సిడిపిఓ లు అలేఖ్య , పుష్ప, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సాయుధ పోరాట వీరవనిత చాకలి ఐలమ్మ



**జమ్మికుంట, సెప్టెంబర్10 (ప్రజాజ్యోతి):** జమ్మికుంట పట్టణంలోని చాణక్య డిగ్రీ పీజీ కళాశాల ఆవరణలో తెలంగాణ సాయుధ పోరాట వీరవనిత చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చిన రజక సంఘము రాష్ట్ర అధికార ప్రతినిధి దబ్బేట రవీందర్ హాజరై చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వీరవనిత చాకలి ఐలమ్మ భూమి కొరకు, భుక్తి కొరకు, వెట్టి చాకిరి విముక్తి కొరకు, కోసం సాయుధ రైతాంగ పోరాటం జరుగుతున్న సందర్భంలో, భర్తను, కొడుకుని జైల్లో పెట్టిన అదరకుండా, బెదరకుండా, అగ్గిపిడుగై అయిలమ్మ పెత్తందారులను, భూస్వాములపై పోరాటం చేసి తన భూములను కాపాడుకొని, పేద ప్రజలకు భూములను పంచి పెట్టిందని అన్నారు.. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఆమె చరిత్రను పాఠ్యాంశా పుస్తకాలలో ముద్రించి సమాజానికి తెలిపిన అప్పటి ప్రభుత్వానికి ఇప్పుడు ఏర్పడిన ప్రభుత్వం ఐలమ్మ పేరును కోటీలోని మహిళా యూనివర్సిటీకి పేరు పెట్టినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మంత్రివర్గ బృందానికి కృతజ్ఞతలు తెలిపారు... ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్లు శివ,ప్రభుత్వ ఉపాధ్యాయులు గుడిమళ్ల బలరాం, రజక సంఘం మండల అధ్యక్షుడు ధర్మల శంకర్, పట్టణ అధ్య క్షులు వరంగంటి సదానందం, ప్రధాన కార్యదర్శి బి రాంబాబు, నాయకులు వరంగంటి శ్రీనివాస్, కైలాస కోటి సమ్మయ్య,బూర్గుపల్లి నాగరాజు తదితరులు పాల్గొన్నారు...

# ఐలమ్మ స్ఫూర్తితో ముందుకు సాగాలి

**సమత ఫౌండేషన్ , సమతా గ్రంథాలయ నిర్వాహకులు దుర్గం ప్రమీల నగేష్‌లు**



**ఎన్టిపిసి,(ప్రజాజ్యోతి) సెప్టెంబర్ 10** మనమంతా తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ స్ఫూర్తితో ముందుకు సాగాలని సమతా ఫౌండేషన్, సమతా గ్రంథాలయ నిర్వహకులు దుర్గం ప్రమీల నగేష్ లు అన్నారు. ఈ మేరకు బుధవారం సమతా సైనిక దళ్ ఎన్టిపిసి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక అన్నపూర్ణ కాలనీలోని సమతా గ్రంథాల యంలో నిర్వహించిన చాకలి ఐలమ్మ వర్ధంతి కార్యక్రమానికి వారు హాజరై ఐలమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ భూమికోసం భుక్తి కోసం , వెట్టి చాకిరి విముక్తి కోసం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ అని కొనియాడారు. ఆడది అంటే అబలకాదు అన్ని రంగాల్లో ముందుండాలని చాకలి ఐలమ్మ చూపిన తెగువను స్ఫూర్తిగా తీసుకోవాలని తెలిపారు. విసునూరు దేశ్‌ముఖ్ రాపాక రామచంద్రారెడ్డి ఆగడాలను వ్యతిరేకిస్తూ దగా పడుతున్న పేద ప్రజలకు అండగా తెలంగాణ రైతంగ సాయుధ పోరాటంలో చాకలి ఐలమ్మ నడుంబిగించి తన పంటను కాపాడుకుందన్నారు. దేశ్‌ముఖ్ గుండాలను ఎదిరిస్తూ సామాజిక వివక్ష అణిచివేత మీద అన్ని తరగతుల ప్రజలను ఐక్యం చేసి పోరాటాలు నడిపిన అటువంటి చరిత్ర చాకలి ఐలమ్మదని అన్నారు. ఈ కార్యక్రమంలో సమతా సైనిక దళ్ ఎన్టిపిసి పట్టణ కమిటీ ప్రధాన కార్యదర్శి చీమల ఆనంద్, సమతా సైనిక దళ్ రామగుండం ఇన్చార్జి గూడూరి లవన్ కుమార్, సభ్యుడు గన్న మహేష్, బెక్కం నిఖిల్ సాయి, బెక్కం సత్తయ్య, బెక్కం ఐల తదితరులు పాల్గొన్నారు

# రాచర్ల గొల్లపల్లి వాసి అదృశ్యం పోలీసు కేసు నమోదు

**ఎల్లారెడ్డిపేట ప్రజా జ్యోతి సెప్టెంబర్ 10**



ఎల్లారెడ్డిపేట మండల లోని గొల్లపల్లి వాస్తవ్యురాలు తివారి శైలు భర్త శైలేందర్ కులం కులం బ్రాహ్మణ పోలీసు ఇచ్చిన ఫిర్యాదు నా భర్త బుధవారం మధ్యాహ్నం రెండు గంటల సమయంలో నా భర్త ఇంట్లో నుండి తన స్నేహితులైన రాజు కొండాపూర్ వాస్తవ్యులు తో కలిసి వెళ్లినాడు నా భర్త ఇంతవరకు రాకపోవడంతో ఫోన్ చేయగా ఫోన్ స్విచ్ ఆఫ్ వస్తుందని నా భర్త కనిపించపోవడానికి రాజు కారణమే అనుమానం ఉన్నదని కావున పోలీస్ స్టేషన్లోఫిర్యాదును ఎస్ఐ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# గణేష్ నిమజ్జనంలో ఘర్షణ.. ఏడుగురి బండోవర్

**కరీంనగర్ రూరల్ సీఐ ఎ.నిరంజన్ రెడ్డి**




**కరీంనగర్ క్రైం,సెప్టెంబర్ 10,ప్రజాజ్యోతి:** ఇటీవల నిర్వహించిన గణేష్ నిమజ్జనంలో ఘర్షణ పడుతూ గ్రామ ప్రజలకు ఇబ్బందులు కలగజేసిన ఏడుగురిని బుధవారం తాసిల్దార్ ఎదుట బైండవర్ చేసినట్లు కరీంనగర్ రూరల్ సీఐ ఎ.నిరంజన్ రెడ్డి తెలిపారు,ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ చెర్లబూత్కూర్ గ్రామానికి చెందిన పైన్ల అజయ్,పూసల తిరుపతి,పూసల స్వామి,పూసల సాయి కేశవ్,జెటంగీ రాజేందర్, పూసల కుమార్,పూసల శ్రీను అనే వ్యక్తులు మద్యం మత్తులో గ్రామంలో జరుగుతున్న గణేష్ నిమజ్జనంలో ఘర్షణ పడ్డారు,వీరి వలన గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు, భవిష్యత్తులో వీరు మరోసారి గొడవలకు పాల్పడకుండా ఈ ఏడుగురు వ్యక్తులను తాసిల్దార్ రాజేష్ ఎదుట బైండ్ ఓవర్ చేయడం జరిగిందని సిఐ తెలిపారు,ద

# తల్లిని పట్టించుకోని కొడుకులకు కౌన్సెలింగ్

**కలెక్టర్ ఆదేశాలతో ఇంటిని సందర్శించిన అధికారులు**


**ఇల్లందకుంట,సెప్టెంబర్10( ప్రజాజ్యోతి):**



ఇల్లందకుంట మండలం భోగంపాడు గ్రామానికి చెందిన కల్లెం అమృతమ్మ ని 10 సంవత్స రాలుగా కొడుకులు పట్టించు కోవడం లేదని హుజురాబాద్ ఆర్డీఓ కి ఫిర్యాదు చేయగా బుధవారం భోగం పాడు లో అమృత మా ఇంటిని సందర్శించి కొడుకులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. కల్లెం అమృతమ్మ భర్త చిన్న రాజిరెడ్డి దాదాపు 10 సంవత్సరాల క్రితం మరణించారు. భర్త మరణించిన తరువాత అమృతమ్మ తన ఇద్దరు కొడుకులు కల్లెం తిరుపతిరెడ్డి, కల్లెం శ్రీనివాసరెడ్డి నుండి ఎలాంటి ఆదరణ పొందక, ఎడ్ల దొడ్డిలో జీవనం కొనసాగిస్తున్నారు. ఈ నేపథ్యంలో అమృతమ్మ గతంలో ఆర్డీవో కి ఫిర్యాదు చేయగా, కలెక్టర్ ఆదేశాల మేరకు ఆర్డీవో, ఆర్ఐ నాగరాజు, పోలీస్ కానిస్టేబుల్ రాజేష్, మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సూపర్వైజర్ జ్యోతి, సఖి కౌన్సిలర్ పద్మావతి, డి హెచ్ డబ్ల్యు జెండర్ స్పెషలిస్ట్ కవిత కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ ఘటన పట్ల అధికారులు పూర్తి నివేదికను సిద్ధం చేసి ఉన్నతాధికారులకు సమర్పించనున్నారు. మహిళా సంక్షేమ విభాగం అమృతమ్మ కి సహాయం చేయడానికి తగిన చర్యలు చేపట్టనున్నారు..

# అనారోగ్యంతో యువకుని మృతి

**రామగిరి, సెప్టెంబర్ 10 (ప్రజాజ్యోతి) :**



రామగిరి మండలం రత్నాపూర్ గ్రామానికి చెందిన జక్కుల సతీష్ (28) అనే యువకుడు అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. గత వారం రోజులుగా తీవ్ర అస్వస్థకు గురైన సతీష్ నీ, కుటుంబ సభ్యులు కరీంనగర్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చేర్పించగా, చికిత్స పొందుతూ బుధవారం తుదిశ్వాస విడిచాడు. దీంతో రత్నాపూర్ గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. సతీష్ మృతివార్త తెలిసి బంధువులు, స్నేహితులు గ్రామానికి చేరుకుని కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్నారు.

## డాక్టర్ వడ్డేపల్లి కృష్ణ జాతీయ సాహిత్య పురస్కారం

**తొలి గ్రహీతగా డా. చిటికెన కిరణ్ కుమార్ ఎంపిక**

రాజన్న సిరిసిల్ల సెప్టెంబర్ 10 (ప్రజాజ్యోతి) తెలుగు సాహిత్యానికి



విశిష్ట సేవలు అందిస్తూ కవిగా, రచయితగా, విమర్శకుడిగా ప్రత్యేక స్థానాన్ని సంపాదించిన సిరిసిల్ల వాస్తవ్యులైన డా. చిటికెన కిరణ్ కుమార్,డాక్టర్ వడ్డేపల్లి కృష్ణ జాతీయ సాహిత్య పురస్కారం తొలి గ్రహీతగా అఖిల భారత పద్మశాలి సంక్షేమ సంఘం ఎంపిక చేసింది.డా. కిరణ్ కుమార్ సాహిత్య ప్రస్థానం విస్తారమైనది. చైతన్య స్ఫూర్తి వంటి ప్రథమ గ్రంథం, ఓ తండ్రి తీర్పు లఘు చిత్రకథ, వందలాది పత్రికలలో వెలువడిన అనేక కవితలు,వ్యాసాలు, సమీక్షలు, సంపాదకీయాలుఇవి అన్నీ తెలుగు పాఠకలోకంలో ఆయనకు ప్రత్యేక గుర్తింపును తెచ్చిపెట్టాయి. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో తెలుగు సాహిత్యానికి ఆయన చేసిన కృషి గర్వకారణంగా నిలిచింది.ఈ అవార్డు, పద్మశాలి కుల భూషణులు, వేలాది లలితగీతాలు రచించిన సుప్రసిద్ధ సినీ గేయరచయిత, జాతీయ మహాకవి స్వర్గీయ డాక్టర్ వడ్డేపల్లి కృష్ణ స్మారకార్థం సంస్థ స్థాపించింది. తెలుగు సాహిత్యానికే కాదు, సంగీత, సినీ ప్రపంచానికీ ఆయన అందించిన విలువైన కృషి ఎప్పటికీ చిరస్మరణీయంగా నిలుస్తుంది.ఈ అవార్డును మొదటి సారిగా డా. చిటికెన కిరణ్ కుమార్ గారికి అందజేయడం తమ సంఘానికి గర్వకారణమని సంఘ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శిలు తుమ్మ సత్యనారాయణ, సూరేపల్లి రవికుమార్ లు ఒక ప్రకటనలో తెలియజేశారు. త్వరలోనే హైదరాబాద్‌లో జరగబోయే ప్రత్యేక కార్యక్రమంలో, ప్రముఖుల సమక్షంలో ఈ పురస్కారం ఘనంగా ప్రదానం చేయనున్నట్లు ఆయన వెల్లడించారు.

## జగిత్యాల హెయిర్ బస్ డ్రైవర్ యునియన్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ఎన్నిక



**జగిత్యాల, టౌన్, సెప్టెంబర్ 10,(ప్రజా జ్యోతి)** జగిత్యాల జిల్లా కేంద్రం లో బుధవారం రోజున హెయిర్ బస్ డ్రైవర్ యునియన్ అసోసియేషన్ సమక్షంలో కోత్త కార్యవర్గ సభ్యులను ఎన్ను కోవడం జరిగినది. అధ్యక్షులు గా,ఈ.నరేష్ అధ్యలలుగా, పి.వి రమణ ఉపాదక్షులుగా, కె తిరుపతి. దావుల రాకేష్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా,యం రమేష్,యం.స్వామీ క్యాషియర్గా,ఆర్ రాజన్న ప్రచార కార్యద ర్శిలుగా, ఎ.రాకేష్ కె.రాజన్న,యం.డి అజ్జు జి.తిరుపతి సలహ దారులు కె.అంజయ్య డి.నరేష్ ఎ.లక్ష్మణ్ కే.గంగాధర్ బి.ప్రశాంత్ సిహెచ్. నర్సయ్య లను ఎన్నుకోగా నూతన హెయిర్ బస్ డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షుడు పి.వి.రమణ ఏకగ్రీవంగా ఎన్ని కొవడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ మన హైర్వర్స్ డ్రైవర్ సోదరులందరూ క్రమశిక్షణతో మన డ్రైవింగ్ పట్ల ఏకాగ్రతతో బస్సు నడపాలని ప్రయాణికులను సమయపాలనలో గమ్య స్థానాలకు చేర్చేలని బస్సు నడిపేటప్పుడు ఎట్టి పరిస్థితుల్లో సెల్ ఫోన్ తో మాట్లాడొద్దని తెలిపారు. నాకు ఇంతటి గొప్ప బాధ్యతను కల్పించినదుకు నాకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా నాతోటి డ్రైవర్ సోదరులందరికీ ధన్యవాదాలు తెలియజేసారు.

# ప్రాథమిక పాఠశాలలో బుక్కులు పెన్నుల పంపిణీ

**జగిత్యాల టౌన్, సెప్టెంబర్ 10, ప్రజాజ్యోతి**

జగిత్యాల పట్టణ రాంబజార్ విద్యుత్ లైన్ మేన్ ఏలుకెటి కుమారస్వామి తన కుమారుని ఏలుకెటి లెనిన్ కుమార్ 19వ పుట్టిన రోజు సందర్భంలో తాను విధులు నిర్వహిస్తున్న ఏరియా లో గల రాంబజార్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో హెడ్మాస్టర్ పరిమిషన్ తో మధ్యాహ్నం విరామ సమయంలో పిల్లలకు కావాల్సిన బుక్స్ పెన్స్ స్కేల్స్ పిల్లలకు పంపిణీ చేసారు రాంబజార్ ఏరియ ఎలక్ట్రిసిటి లైన్ మెన్ ఎలుకటి కుమారస్వామి విధులు నిర్వర్తిస్తు ప్రతి సంవత్సరం పాఠశాల పిల్లలకు కానీ బీద పిల్లకు వారికీ కావాల్సినవి తనకు తోచిన దానిలో సహాయం చేయడం ప్రతి సంవత్సరం ఇవ్వటం జరుగుతుంది అని మా ప్రతినిధి కి తెలిపారు ఈ విధంగా తన కుమారునికి పిల్లలు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేసిందుకు ధన్యవాదాలు తెలిపారు అలాగే దేవాలయంకు వెళ్ళిన దానికంటే పాఠశాల పిల్లల ఉపాధ్యాయుల ఆశీర్వచనం



దొరకడం చాల సంతోషంగా ఉందని రాంబజార్ ఎలక్ట్రిసీటి లైన్మెన్ కుమారస్వామి అన్నారు ఇలా చేయడం వలన విద్యుత్ ఉద్యోగులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు

# ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి

**రజాకర్ల నిరంకృషత్వాన్ని ఎదిరించి పోరాడిన వీర మహిళ చాకలి**

**బలహీన వర్గాల వారికి 42 శాతం రిజర్వేషన్ కల్పించాలి**

**మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి**

**జగిత్యాల,సెప్టెంబర్ 10,ప్రజాజ్యోతి**

జగిత్యాల జిల్లా పట్టణంలోని మంచినీళ్ల బావి సమీపంలో చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా చాకలి ఐలమ్మ విగ్రహానికి నివాళులు అర్పించారు మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి.జీవన్ రెడ్డి మాట్లాడుతూ ఆనాడు హైదరాబాద్ రాష్ట్రంలో నైజాం సర్కార్ రజాకర్ల నిరంకృషత్వాన్ని ఎదిరించి పోరాడినటువంటి వీర మహిళ చాకలి ఐలమ్మ.ఆనాడు నైజాం ప్రభుత్వంలో రజాకర్ల దాడులు అరాచకాలు ఒకవైపు ఉంటే వారికి అండగా నిలిచే భూస్వామ్య వర్గాలు వారు కూడా సమాజంలోని నిరుపేద వర్గాలు దళితులు బలహీన వర్గాలు అల్ప సంఖ్య వర్గాలు అందరిపై దాడులు చేసే అటువంటివారు భూస్వాముల చేతిలో ఉండే అటువంటి వేలాది ఎకరాలు సాగు చేసేది నిరుపేద వర్గాలైనా ఆ భూమిపై ఆధిపత్యం భూస్వామ్య వర్గాలకు ఉండడంతోని చేసిన కష్టానికి కూలి కూడా గిట్టుబాటు అయ్యేది కాదు.అటువంటి పరిస్థితులలో చాకలి ఐలమ్మ నిరుపేద వర్గాల పక్షాన అండగా నిలిచి ఎవరైతే చేస్తారో హక్కులు కల్పింప చేయబడాలి అనే నినాదం తోని భూస్వామ్య వర్గాలకు వ్యతిరేకంగా పోరాటం చేపట్టినటువంటి వీర వనిత చాకలి ఐలమ్మ అని చెప్పక తప్పదు.అటువంటి రజకబిడ్డ చాకలి ఐలమ్మ ఈరోజు మన మధ్యలో లేకున్నప్పటికీ పోరాట స్ఫూర్తి తెలంగాణకు ఆనాటి నుండే వచ్చింది.ఒకవైపు దేశ స్వాతంత్ర ఉద్యమం ఇంకోవైపు నైజాం వ్యతిరేక పోరాటం రజాకర్ల దాడులు ఎదిరించడం ఇవి అన్నింటిని మనం తట్టుకొని నెలతొక్కుకున్న తదుపరి తెలంగాణ ప్రాంతం హైదరాబాద్ రాష్ట్రం నుండి విడిపోయి ఆంధ్ర రాష్ట్రంలో విలీనం కావడంతోని ముందుగా ఉన్నటువంటి నైజాం ఆధిపత్యం పోయి మళ్లీ ఆంధ్ర ప్రాంత వాస్తవ్యుల ఆధిపత్యం వచ్చింది.ఆంధ్ర ప్రాంత వాస్తవ్యులను తోల్లగొట్టుకునేతందుకు తెలంగాణ రాష్ట్రం ప్రత్యేకంగా ఏర్పాటు కాపాడాలి అని ఆలోచనతోని చాకలి ఐలమ్మ స్ఫూర్తితోని తెలంగాణ ఉద్యమాన్ని ముందుకు తీసుకు పోవడం ఇవాళ ఉద్యమం సదలికృపమై యూపీఏ చైర్ పర్సన్ సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్ర ఆకాంక్ష నెరవేర్చేటువంటి ఘనత కాంగ్రెస్ పార్టీ సోనియా గాంధీ కి దక్కుతుంది.తెలంగాణ రాష్ట్రాన్ని అయితే ఏర్పాటు చేసుకోకలిగాం తెలంగాణ రాష్ట్రంలో ఆశించిన ఫలాలు పొందడం దానికి అనుగుణంగా మరొక సామాజిక ఉద్యమాన్ని చేపట్టేటువంటి పరిస్థితి ఆసన్నమవుతుంది అని చెప్పక తప్పదు.సమాజంలో ఉండేటువంటి నిరుపేద వర్గాలు దళితులు గిరిజనులకు రాజ్యాంగం రక్షణ హక్కులు కల్పింప చేయబడడం జరుగుతుందో అలాగే సమాజంలోని బలహీన వర్గాలకు బాబా సాహెబ్ అంబేద్కర్ సూచించిన రాజ్యాంగ నిబంధనలకు అనుగుణంగా వారికి రిజర్వేషన్ ప్రత్యేకంగా కల్పించాలని భావన తలంపుతోని రాహుల్ గాంధీ యావత్ దేశంలో పర్యటన చేపట్టి తెలంగాణ రాష్ట్రంలో కూడా సామాజిక వెనుకబడుతనానికి గురవుతున్నటువంటి బలహీన వర్గాల వారికి 42 శాతం రిజర్వేషన్ కల్పించబడాలి చట్టాన్ని రూపొందించుకుని ముందుకు పోవడం జరుగుతుంది.




రాజకీయంగా కానీ సామాజిక స్ఫూర్తితోని సామాజిక వెనుకబాటుతనానికి గురవుతున్నటువంటి బలహీనవర్గాలకు అండగా నిలిచే విధంగా రిజర్వేషన్ సౌకర్యాలు కల్పింపచేయాలని ముందుకు పోవడం జరుగుతుందో దాన్ని అడ్డుకోవడం కొరకు నిరంకుష భూస్వామ్య వర్గాలు అడ్డుచెప్పే ప్రయత్నం చేస్తుంది అయినా కానీ ఆత్మస్థైర్యంతోని రాహుల్ గాంధీ నాయకత్వంలో ముందుకు పోతాం.అలాగే నిరుద్యోగ యువతకు సంబంధించి నటువంటి ఉద్యోగ అవకాశాల కల్పన ప్రధానంఉద్యోగ అవకాశాల కల్పనలో పబ్లిక్ సర్వీస్ కమిషన్ నియామకానికి సంబంధించి చేపడుతున్న చర్యలలో కొన్ని లొసుగులు ఆ లొసుగులు మరి వాటిని అధిగమించే విధంగా నిస్పర్శపాదంగా పారదర్శకంగా అర్హతకు అనుగుణంగా నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పింపచేయడం బాధ్యతగా భావించాలి.పబ్లిక్ సర్వీస్ కమిషన్ అటానమస్ స్వాతంత్ర సంస్థగా భావించినా గానీ అది ప్రభుత్వ నిబంధన మేరకే అమలు చేయాల్సి ఉంటుంది.ఏ విధమైన అపోహలకు తావు లేకుండా నియామకాలు చేపట్టాల్సిన బాధ్యత పబ్లిక్ సర్వీస్ కమిషన్ పై ఉంటుంది.ప్రస్తుతం భిన్న అభిప్రాయం వెలబడుతున్న తరుణంలో పబ్లిక్ సర్వీస్ కమిషన్ పారదర్శకంగా తీర్చిదిద్దే విధంగా నిరుద్యోగ యువతకు ఒక ఆత్మ విశ్వాసం కలిగించాలి వారి అర్హతకు అనుగుణంగా ఉద్యోగ అవకాశాలు ఏ విధమైనటువంటి పక్షపాతాలు లేకుండా నిష్పక్ష పాతంగా వారికి అవకాశం పొందబోతున్న అటువంటి భావన కల్పించబడే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉంది ఆ దిశగా గౌరవ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నిరుద్యోగ యువతలో ఒక విధమైనటువంటి విశ్వాసాన్ని నింపే బాధ్యత మనపై ఉంది పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా నియామకం చేపట్టే అన్ని కూడా పారదర్శకంగా చేయడం జరుగుతుంది అని ఒక విశ్వాసాన్ని కల్పించే బాధ్యత మనపై ఉంది.చాకలి ఐలమ్మ వర్ధంతి వారు మన అందు లేకున్నా గాని వారి ఆశయాలు వారి ఆలోచన విధానం వారి ధైర్య సాహసాలు ఆనాడు నైజాం ప్రభుత్వం నుండి దాస్య సుంకాలు ఏ విధంగా విడిపించుకోవడం జరిగిందో తెలంగాణ రాష్ట్రాన్ని కూడా ఏర్పాటు చేసుకోవడం జరిగింది. భవిష్యత్తులో రాహుల్ గాంధీ నాయకత్వంలో సామాజిక తెలంగాణ స్ఫూర్తితోని అందరం కూడా ముందుకు పోవాలి.ఈ కార్యక్రమంలో పీసీసీ కార్యదర్శి బండ శంకర్ , మాజీ ఎంపీపీ రమేష్ బాబు , మాజీ కౌన్సిలర్స్ దుర్గయ్య , పాల్గొన్నారు.

## కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు



పారు.ప్రజాజ్యోతి సెప్టెంబర్ 10 ( వీర్నపల్లి )
వీర్నపల్లి మండలం బావుసింగ్ నాయక్ తండాకీ చెందిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త, గుగులోత్ హిర్య మొన్నటి రోజున అనారోగ్యంతో మరణించగా ఈరోజు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన రాజన్న సిరిసిల్ల జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తోట అగన్న గారు, మరియు అందే సుభాష్. వీర్నపల్లి మండల అధ్యక్షులు గుజ్జుల రాజిరెడ్డి, సెస్ డైరెక్టర్ మాడుగుల మల్లేశం, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీరాం నాయక్, రఫీక్ తదితరులు పాల్గొన్నారు

## గూడెం ప్రభుత్వ పాఠశాలకు ఆర్వో ప్లాంట్ వితరణ



**ముస్తాబాద్ ప్రజా జ్యోతి( సెప్టెంబర్ 10 )**
ముస్తాబాద్ మండలంలోని గూడెం ప్రాథమిక పాఠశాలకు 80 వేల రూపాయలు విలువగల ఆరో ప్లాంటును చీటినేని మాధమి వెంకటేశ్వరరావు ,విద్యార్థులు స్వచ్ఛమైన త్రాగునీరు అందించాలని ఉద్దేశంతో పాఠశాల అలారం బెల్లు, అందించారు . మండల విద్యాధికారి రాజిరెడ్డి దాతలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు ప్రభుత్వ పాఠశాలకు విరాళాలను అందించడం పట్ల సంతోషం వ్యక్తం చేసిన గూడెం కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు రాజేశ్వరి వారికి ధన్యవాదాలు తెలిపారు .ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మీపతి, ఉపాధ్యాయులు ఎల్లయ్య, వెంకటేశ్వర్లు ,వేణు ,శ్రీనివాస్ ,ప్రజాప్రతినిధులు చీట్నేని సరితబి శ్రీనివాసరావు, సోడా శ్రీనివాస్ ,చీట్ నేని అంజనేయరావు, విద్యాసాగర్ రావు, కోలా అక్షయ్ ,ఎల్లా గౌడ్ ,సడిమేళ బాలయ్య ,సబ్బని కమలాకర్ ,బొంపల్లి సురేందర్రావు ,పిల్లల తల్లిదండ్రులు మొదలగు వారు పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మ ఆశయ సాధనకు పాటుపడాలి

**కరీంనగర్ టౌన్,సెప్టెంబర్ 10,ప్రజాజ్యోతి:**



భూమి కోసం, భుక్తి కోసం,వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని కరీంనగర్ రజక సంఘం జిల్లా అధ్యక్షులు పూసల శ్రీకాంత్ జిల్లా ప్రధాన కార్యాదర్శి నేరెళ్ల అజయ్ అన్నారు,బుధవారం చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి సందర్భంగా ప్రతిమ మల్టీప్లెక్స్ జంక్షన్ వద్ద గల ఐలమ్మ విగ్రహానికి కరీంనగర్ రజక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు,చాకలి ఐలమ్మ లాంటి యోధురాలిని యువత ఆదర్శంగా తీసుకోవాలని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో కరీంనగర్ రజక సంఘం నాయకులు రేకుర్తి సంఘం అధ్యక్షులు బాలయ్య కార్యదర్శి జాలిగాం శ్రీనివాస్,నల్లూరి నంద కిషోర్,రజక సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక మాఫియా ఆగడాలకు దళితులు బలయ్యారు

## అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళతో రేవంత్ రెడ్డి సర్కార్ ముందుకెళ్తుంది



**రాజన్న సిరిసిల్ల సెప్టెంబర్ 10 (ప్రజా జ్యోతి )**
రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో కార్మిక ఉపాధి కల్పన భూగర్భ గనుల శాఖ మంత్రి వివేక్ ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో బుధవారం జరిగిన సకల జనుల సన్మాన కార్యక్రమం లో సభలో మాట్లాడుతూ ఈ ఫార్ములా కేసుకు కెటీఆర్ భయపడుతున్నారని అన్నారు కమిషన్ కోసం కాలేశ్వరం ప్రాజెక్టు కట్టారని ఆ కమిషన్ కోసం కుటుంబ సభ్యుల మధ్య వాటల్లో తేడాలు రావడం తో ఇంట్లో గొడవలు ప్రారంభమయ్యాయని అన్నారు కెసిఆర్ పొలానికి నీళ్లు తీసుకువెళ్ళలానే ఉద్దేశం తో నే మల్లన్న సాగర్ నిర్మించాలని హైదరాబాద్ కి 20 టీఎంసీల నీళ్లు అందించేందుకు గత కాంగ్రెస్ ప్రభుత్వం 36వేల కోట్లతో ప్రణాళిక చేవెళ్ల పథకాన్ని ప్రారంభించారని తెలిపారు ఆయా ప్రాజెక్టుల కోసం 11,000 కోట్లు ఖర్చు చేశారని చెప్పారు ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టును కాలేశ్వరం గా మార్చి లక్షల కోట్లు డబ్బులు దోచుకున్నారని ఆరోపించారు ఎల్లంపల్లి ప్రాజెక్టు ద్వారా తప్ప కాలేశ్వరం ప్రాజెక్టు ద్వారా హైదరాబాద్కు చుక్క నీరు రాలేదని ఆరోపించారు కేటీఆర్ అండతో సిరిసిల్లలో ఇసుక మాఫియా ల్యాండ్ మాఫియా రెచ్చిపోయారని,ఇసుక మాఫియా కేసులో అనేకమంది దళితులు ఇబ్బందులు గురయ్యారని నేరెళ్ల ఘటన ఇప్పటికీ వారు కోలులోలేకపోతున్నారని అన్నారు బారస ప్రభుత్వం గత పది సంవత్సరాలు లో రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారని అన్నారు ఆర్థిక సంక్షోభం దిశగా తీసుకెళ్లారని ఆయన ఆరోపించారు కానీ రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమ రెండు కళ్ళతో ముందుకు దూసుకెళ్తోంది అని ఆయన తెలిపారు ప్రభుత్వం యువతకు అడ్వాన్స్ టెక్నాలజీ ద్వారా ద్వారా ఉద్యోగాలు కల్పిస్తున్నామని తెలిపారు రానున్న రెండున్నర ఏళ్లలో మరో రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని హామీ ఇచ్చారు రాష్ట్రంలో సంక్షేమ పాలన ముందుకు చేస్తూ అభివృద్ధి సంక్షేమంతో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు వెళుతుందని అన్నారు తన తండ్రి జీ వెంకట స్వామికి సిరిసిల్లతో ఎనలేని సంబంధం ఉందని చెప్పారు కార్మిక జోలి శాఖ మంత్రిగా ఉన్నప్పుడు ఇక్కడితో అనుబంధం చాలా ఉందని గుర్తు చేశాడు సిరిసిల్ల చేనేత కార్మికుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని మంత్రి హామీ ఇచ్చారు ఫార్ములా ఈ రేస్ కేసులో కేటీఆర్ ప్రమేయం ఉందని వందల కోట్లు. దుర్వినియోగం అయ్యాయని ఆరోపించారు కేసులకు ఎందుకు భయపడుతున్నారో కేటీఆర్ తెలపాలవి అన్నారు ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కాంగ్రెస్ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు రావుల రాములు జిల్లా కలెక్టర్ ఎస్పీ తదితరులు పాల్గొన్నారు

# చాకలి ఐలమ్మ స్ఫూర్తితో ముందుకు సాగాలి

**హుజూరాబాద్, సెప్టెంబర్ 10, ప్రజా జ్యోతి :**
చాకలి ఐలమ్మ పోరాట పటిమను స్ఫూర్తిగా తీసుకొని నేటి యువత ముందుకు సాగాలని మున్సిపల్ కమిషనర్ కెంసారపు సమ్మయ్య అన్నారు. బుధవారం చాకలి ఐలమ్మ 40వ వర్ధంతిని రజక సంఘం నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని ఏరియా ఆసుపత్రికి ఎదురుగా ఉన్న చాకలి ఐలమ్మ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళ్ళర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... వెట్టి చాకిరి బానిస బ్రతుకులు అనుభవిస్తూ కూడా దొరలు, దేశ్ ముఖ్తను, రజాకార్ల దౌర్జన్యాలను ధైర్యంగా ఎదుర్కొన్న వీర వనిత చాకలి ఐలమ్మ తెలంగాణ చరిత్రలో చిరస్మరణీయమైన స్థానం సంపాదించుకున్నారని అన్నారు. దొరల అరచకాలకు వ్యతిరేకంగా, భూపోరాటాల ఫలితంగానే తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి నాంది పలికిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో రజక యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నిమ్మటూరి సాయికృష్ణ, రజక సంఘం పట్టణ అధ్యక్షుడు కొలిపాక



శ్రీనివాస్, నాయకులు కొలిపాక శంకర్, సుంకరి రాజమొగిలి, నల్ల సుమన్, మున్సిపల్ మేనేజర్ భూపాల్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ ముక్క రమేష్, ప్రజా సంఘాల నాయకులు వేల్పుల ప్రభాకర్, కోండ్ర నరేష్, నల్ల సదానందం, తెలంగాణ రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# లోక్ అదాలత్ లో కేసుల పరిష్కారానికి కృషి చేయాలి

## కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం

**కరీంనగర్ క్రైం,సెప్టెంబర్ 10,ప్రజాజ్యోతి:**
ఈ నెల13న జరగబోయే లోక్ అదాలత్ లో కేసుల పరిష్కారానికి పోలీస్ అధికారులు కృషి చేయాలని కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం సూచించారు, బుధవారం కమిషనరేట్ కాన్ఫరెన్స్ హాలులో కమిషనరేట్ పరిధిలోని పోలీస్ స్టేషన్ల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన పోలీస్ స్టేషన్ల వారీగా రాజీపడేందుకు వీలున్న పెండింగ్ కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు.సైబర్ నేరాలకు గురై, సైబర్ నేరస్థులచే తస్కరించబడిన సొమ్మును తిరిగి బాధితులకు అందించే విషయంపై కమీషనర్ ప్రత్యేకంగా దృష్టి సారించారు.బాధితులు వెంటనే




అప్రమత్తమై పోలీసులకు సమాచారం అందించిన సందర్భాలలో, సైబర్ క్రైమ్ పోలీసులు తస్కరించబడిన సొమ్మును పుట్ హెూల్డ్ లో ఉంచుతారని,వాటిని కోర్టుల ద్వారా తిరిగి బాధితులకు అందజేయడానికి కృషి చేయాలని ఆయన సూచించారు.డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులను త్వరగా డిస్పోజ్ చేయాలని కూడా కమీషనర్ అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ వెంకటరమణ,ఏసీపీ శ్రీనివాస్ జీ, సీసీఆర్బీ, ఇన్స్పెక్టర్లు సరిలాల్,తిరుమల్,వివిధ పోలీస్ స్టేషన్ల ఎస్.హెచ్.వో .అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

## 12 వ తేదిన మజీద్ కమిటీ ఆధ్వర్యంలో

# మహమ్మద్ ప్రవక్త జన్మదిన వేడుకలు



**రాజన్న సిరిసిల్ల సెప్టెంబర్ 10( ప్రజా జ్యోతి )**
సెప్టెంబర్ 12వ తేదీ న శుక్రవారం రోజున మహమ్మద్ ప్రవక్త 1500 జన్మదిన వేడుకలను సిరిసిల్ల మజీద్ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్నట్లు మజీద్ కమిటీ అధ్యక్షుడు సయ్యద్ సమీ, మాజీ అధ్యక్షుడు ఎండి సలీం తెలిపారు. సిరిసిల్లలో సెప్టెంబర్12న జరిగే మహమ్మద్ ప్రవక్త జన్మదిన వేడుకలకు సంబంధించిన వాల్ పోస్టర్లు ఆవిష్కరించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచానికి శాంతి సందేశాన్ని అందించిన మహమ్మద్ ప్రవక్త 15 వందల జన్మదిన వేడుకలను తెలిపారు ఉదయం పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించి మధ్యాహ్నం రెండు గంటలకు శోభయాత్ర సాయంత్రం 6 గంటలకు ప్రముఖ తెలుగు ప్రసంగీకులు ముగ్ధ మొయినుద్దీన్ గారిచే మహమ్మద్ ప్రవక్త ప్రవచనములు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మజీద్ కమిటీ అధ్యక్షుడు సయ్యద్ సమీ , మాజీ అధ్యక్షుడు సలీం, మౌలానా గని, ప్రధాన కార్యదర్శి రఫీ , షాదాబ్ , అంజద్, అజ్మత్ , తదితరులు పాల్గొన్నారు.

# మండల స్థానిక సంస్థల ఎన్నికల ఫైనల్ ఓటర్ లిస్ట్ విడుదల


### - 54 పోలింగ్ కేంద్రాలలో, 32,574 మంది ఓటర్లు

**రామగిరి, సెప్టెంబర్ 10 (ప్రజాజ్యోతి) :**
రామగిరి మండలంలో జరుగనున్న స్థానిక సంస్థల ఎన్నికల కోసం ఫైనల్ ఓటర్ లిస్ట్‌ను ఎంపీడీవో శైలజా రాణి అధికారికంగా విడుదల చేశారు. మండల పరిధిలో మొత్తం 54 పోలింగ్ కేంద్రాలలో, 32,574 మంది ఓటర్లుగా నమోదయ్యారని పేర్కొన్నారు. పురుష, మహిళా ఓటర్లతో పాటు కొత్తగా చేర్చిన ఓటర్ల వివరాలను కూడా లిస్ట్‌లో నమోదు చేసినట్లు అధికారులు తెలిపారు. ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా సాగేందుకు సంబంధిత సిబ్బందికి ప్రత్యేకంగా మార్గదర్శకాలు అందజేశామన్నారు. మండలంలోని అన్ని గ్రామాల్లో ఓటర్ల జాబితా ప్రదర్శన పూర్తయిందని, అభ్యంతరాల పరిష్కారంతో తుది జాబితాను ఖరారు చేసినట్లు సూపరిండెంట్




ఉమేష్ తెలిపారు. ఎన్నికల ప్రక్రియలో ఎలాంటి లోపాలు లేకుండా అధికారులు సమన్వయంతో ముందుకు సాగుతున్నారని పేర్కొన్నారు.

# ఇల్లందకుంటలో చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు



**ఇల్లందకుంట,సెప్టెంబర్10 ( ప్రజాజ్యోతి ):**
ఇల్లందకుంట మండల కేంద్రంలో చాకలి ఐలమ్మ విగ్రహానికి 40 వ వర్ధంతి సందర్భంగా రజక సంఘం మండల అధ్యక్షుడు రావుల ఎల్లయ్య ఆధ్వర్యంలోపూలమాలవేసి ,పాలాభిషేకం చేసి ఘనంగా వేడుకలు నిర్వహించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... చాకలి ఐలమ్మ దేశ్ముక్, రజాకారుల అరాచకాలపై ఎదురు తిరిగి పోరాడారని అన్నారు. భూమి కొరకు, భుక్తి కొరకు, వెట్టి చాకిరి విముక్తి కోసం వీరోచితంగా పోరాడి తెలంగాణ ప్రజల తెగువ పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటి చెప్పిన నిప్పు కనిక మహిళ లోకానికి స్ఫూర్తినిచ్చిన ధీర వనిత అని ఆమె నడిచినటువంటి బాటలోనే ఆమె ఆశయ సాధన కోసం మనమంతా కృషి చేయాలని అన్నారు.. ఈ కార్యక్రమంలో సింగల్ విండో వైస్ చైర్మన్ కందుల కొమురెల్లి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పెద్ద కుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు. కనుమల్ల సంపత్,మాజీ సర్పంచ్ పొడిటి రామస్వామి, మాజీ ఎంపీటీసీ దంసాని విజయకుమార్ స్వామి, రావుల పరశురాములు, రావుల శ్రీనివాస్,రావుల అశోక్,ఆరెల్లి ఓదెలు,రేణిగుంట్ల రవీందర్,కందాల విక్రం తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సత్యసాయి రాష్ట్ర స్థాయి వ్యాసరచన పోటీలు విజయవంతం

**రామగిరి, సెప్టెంబర్ 10 (ప్రజాజ్యోతి) :**
శ్రీ సత్యసాయి సేవా సంస్థల ఆధ్వర్యంలో మండలంలోని వివిధ పాఠశాలలలో నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర స్థాయి వ్యాసరచన పోటీలు %-% 2025 విజయవంతంగా నిర్వహించబడ్డాయి. పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు పి. వెంకటస్వామి, గోదావరిఖని 8వ కాలనీ కన్వీనర్ నూక రమేష్ ఈ పోటీలను నిర్వహించారు. 8, 9, 10వ తరగతి విద్యార్థులకు కృతజ్ఞత %-% పరిపూర్ణ జీవనమునకు మార్గం అనే అంశంపై వ్యాసరచన పోటీలు జరగగా, అనేకమంది విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.



జిల్లా స్థాయిలో ఎంపికైన మొదటి ముగ్గురు విజేతలకు ప్రశంసాపత్రాలు, బహుమతులు అందజేయనున్నారు. రాష్ట్రస్థాయిలో మొదటి బహుమతి గెలుచుకున్న వారికి స్వర్ణ పతకం తో సత్కారం జరగనుందని నిర్వాహకులు తెలిపారు. విద్యార్థుల పెద్ద ఎత్తున పాల్గొనడానికి, పాఠశాల యజమాన్యం ఇచ్చిన సహకారం పట్ల కన్వీనర్ నూక రమేష్ కృతజ్ఞతలు తెలిపారు.

# అడవి పదిర లో ఉచిత వైద్య శిబిరం



**వీర్నపల్లి సెప్టెంబర్ 10 ( ప్రజా జ్యోతి**
ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మానేరు స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో,అశ్విని హాస్పిటల్స్ సౌజన్యంతో బుధవారం అడవి పదిర గ్రామపంచాయతీ ఆవరణలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు ఈ వైద్య శిబిరంలో ఐఎంఏ ప్రెసిడెంట్ డాక్టర్ శ్రీనివాస్, సెక్రెటరీ డాక్టర్ జి అభినయ్, చింతోజు భాస్కర్, డాక్టర్ సురేంద్రబాబు పిల్లల వైద్య నిపుణులు, డాక్టర్ సాయి సుప్రియ స్త్రీల వైద్య నిపుణులు, డాక్టర్ చైతన్యశ్రీ మరియు డాక్టర్ నాగార్జున కిడ్నీ వైద్య నిపుణులు గార్లు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి తగిన సూచనలు మందులు అందజేశారు ఇట్టి వైద్య శిబిరంలో 100కు పైచిలుకు గ్రామ ప్రజలు వైద్య సేవలు వినియోగించుకున్నారు

# చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి మనకు ఆదర్శ



**ఎల్లారెడ్డిపేట ప్రజా జ్యోతి (సెప్టెంబర్ 10)**
ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని చాకలి ఐలమ్మ వర్ధంతిని బుధవారము అఖిలపక్ష నాయకులు నిర్వహించారు .విగ్రహానికి పూలమాలవేసి తెలంగాణ సాయుధ పోరాటంలో భూమికోసం భుక్తి కోసం పీడిత వర్గం కోసం పోరాటం చేసి తెలంగాణ సాయుధ పోరాటంలో ముందుకెళ్ళినటువంటి ఐలమ్మ ను యావత్ తెలంగాణ జాతి ముద్దుబిడ్డగా వారు కొనియాడారు. ఆమె స్ఫూర్తి ,ధైర్యాన్ని, మనకు ఆదర్శంగా ఉండాలని. వివిధ పార్టీల నాయకులు ఆమెకు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య ,మాజీ మార్కెట్ కమిటీ అధ్యక్షులు కొండ రమేష్, అందె సుభాష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొమ్మాటి నరసయ్య ,మండల కాంగ్రెస్ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి ,కాంగ్రెస్ నాయకులు పందిళ్ళ లింగం గౌడ్ ,గంట అంజా గౌడ్ ,నాయకులు శ్రీనివాస్ , మేఘ నరసయ్య ,పబ్బతి చంద్రారెడ్డి పాల్గొన్నారు.

# ఎల్లారెడ్డిపేటలో గూడ్స్ వ్యాన్ ఓనర్స్ కార్యవర్గం




**ఎల్లారెడ్డిపేట ప్రజా జ్యోతి (సెప్టెంబర్ 10)**
ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని గూడ్స్ వ్యాన్ ఓనర్స్ కార్యవర్గ ఎన్నిక జరిగింది. బుధవారం కార్యవర్గ సభ్యుల సమావేశం ఏర్పాటుచేసి అధ్యక్షులుగా మేఘ దేవయ్య ,ప్రధాన కార్యదర్శిగా రామపాటి సుబ్బారావు, మిర్యాల్కర్ కిషన్, ఉపాధ్యక్షులుగా నర్రా శ్రావణ్, ఎన్నికయ్యారు . ఈ సందర్భంగా ఎన్నికైన వారికి శుభాకాంక్షలు తెలిపారు

# ఘనంగా ముగిసిన ఎస్ జి ఎఫ్ జోనల్ స్థాయి పోటీలు



**సుల్తానాబాద్, సెప్టెంబర్ 10 (ప్రజా జ్యోతి**

రెండు రోజులుగా ప్రభుత్వ జూనియర్ కళాశాల వేదికగా సాగుతున్న సుల్తానాబాద్ ఎస్ జి ఎఫ్ జోనల్ స్థాయి పోటీలు బుధవారం ముగిసాయి. సుల్తానాబాద్,ఓదెల,జూలపల్లి, ఎలిగేడు మండలాల నుండి 800 మంది క్రీడాకారులు ఈ పోటీలలో పాల్గొన్నారు. వాలీబాల్,కబడ్డీ ఖో ఖో, అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించగా గెలుపొందిన క్రీడాకారులకు పెద్దపల్లి జిల్లా డివైఎస్ఓ అక్కపాక సురేష్, సుల్తానాబాద్ స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షులు ముస్త్యాల రవీందర్ బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలతో ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని, తెలంగాణ ప్రభుత్వం క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. క్రీడాకారులు రాష్ట్ర, జాతీయస్థాయిలో రాణించాలని, సుల్తానాబాద్ మండలానికి పెద్దపల్లి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని, క్రీడల్లో రాణించిన వారు అన్ని రంగాల్లో రాణిస్తారని, గెలుపొందిన క్రీడాకారుల అభినందిస్తూ విద్యార్థులు క్రీడా నైపుణ్యాన్ని పెంచుకోవాలని సూచించారు. ఏదో ఒక క్రీడపై ఆసక్తి పెంచుకొని శ్రద్ధతో పాల్గొంటే ఆ క్రీడలో రాణించగలుగుతారని పేర్కొన్నారు. క్రీడల్లో పోటీతత్వంతో పాల్గొనాలని సూచించారు. నేటి ఓటమి భవిష్యత్తులో గెలుపుపకు నాందిలాంటిదని తెలిపారు. ఈ కార్యక్రమంలో అమీర్ శెట్టి తిరుపతి, సుల్తానాబాద్ జోనల్ కార్యదర్శి, పెద్దపల్లి జిల్లా పేట కార్యదర్శి దాసరి రమేష్, వ్యాయామ ఉపాధ్యాయులు ప్రణయ్, సంధ్య, శ్రీవాణి, ఆసియా, వెంకటేష్, శ్రీకాంత్, సదానందం, శ్రీనివాస్, సత్యం, ఇక్బాల్, ప్రవీణ్, అజ్జు, సునీత, సరోజ, స్వరూప, వెంకటలక్ష్మి, రాజేందర్, హరికృష్ణ, స్వప్న, ప్రణయ్, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# చాకలి ఐలమ్మ ఆశయసాధన కోసం కృషి చేయాలి

## జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్,

**సుల్తానాబాద్, సెప్టెంబర్10(ప్రజా జ్యోతి):**

భూమికోసం, భుక్తికోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ తెగువను ప్రపంచానికి చాటిచెప్పి, మహిళా లోకానికి స్ఫూర్తినిచ్చిన ధీరవనిత చాకలి ఐలమ్మనీ, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మార్కెట్ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు కొనియాడారు. చాకలి ఐలమ్మ 40వ వర్ధంతిని పురస్కరించుకొని మున్సిపల్ కార్యాలయంలో, చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేయడంతో పాటు, చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మార్కెట్ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, మాట్లాడుతూ,చిట్యాల ఐలమ్మ, చాకలి ఐలమ్మగా గుర్తింపు పొంది,తెలంగాణ ఉద్యమకారిణి వీరవనితగా. తొలి భూ



పోరాటానికి నాంది పలికిన వీరమాతగా, సామాజిక ఆధునిక పరిణామానికి నాంది పలికిన స్త్రీ ధైర్యశాలిచాకలి ఐలమ్మ అని పోరాటాన్ని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాశరావు, మున్సిపల్ కమిషనర్ తిప్పరాజురమేష్, రఫిక్, న్యాతరి,దేవేందర్ కుమార్, సుల్తానాబాద్ మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఖని లో ఐఎఫ్టియు నిరసన

**గోదావరిఖని , సెప్టెంబర్ 10(ప్రజా జ్యోతి)**




ఇజ్రాయెల్ ఆర్థిక మంత్రి బెజలెల్ స్మో ట్రిక్ భారత్ పర్యటనను సిపిఐ (ఎం ఎల్) న్యూడెమోక్రసీ వ్యతిరేకించింది. ఆ పార్టీ కేంద్ర కమిటీ పిలుపులో భాగంగా బుధవారం గోదావరిఖని పైలాన్ చౌరస్తాలో పార్టీ నాయకులు,కార్యకర్తలు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఐ ఎఫ్ టీ యు రాష్ట్ర అధ్యక్షులు ఐ.కృష్ణ,సిపిఐ (ఎం ఎల్) న్యూ డెమోక్రసి పెద్దపల్లి జిల్లా సహాయ కార్యదర్శి ఈ.నరేష్ మాట్లాడుతూఇజ్రాయెల్ ఆర్థిక మంత్రి బెజలెల్ స్మోట్రిచ్ సెప్టెంబర్ 8 నుండి 10 వరకు భారత్ ను సందర్శిస్తున్నారని, ఇజ్రాయెల్ గాజా లో మారణహోమం కొనసాగిస్తున్నప్పటికీ గాజా,వెస్ట్ బ్యాంక్‌లో పాలస్తీనియన్లపై దాడులను తీవ్రతరం చేస్తున్నప్పటికీ,ద్వైపాక్షిక పెట్టుబడి,స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందానికి సిద్ధం కావాలని భారత ప్రభుత్వం ఇజ్రాయెల్ మంత్రిని ఆహ్వానించడం ఎంతవరకు సమంజమని ప్రశ్నించారు. ఇజ్రాయిల్ మంత్రి పర్యటనను తామ తీవ్రంగా ఖండిస్తున్నట్లు చెప్పారు. గాజాలో తక్షణమే శాశ్వత కాల్పుల విరమణ ప్రకటించాలని, మారణహోమానికి కారణమైన ఇజ్రాయెల్ ప్రధాన మంత్రి నెతన్యాహు,ఇతర ఇజ్రాయెల్ అధికారుల పై విచారణ చేపట్టాలని,ఇజ్రాయెల్ ప్రభుత్వంతో అన్ని సంబంధాలను రద్దు చేసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎం ఎల్)న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు ఎం.దుర్గయ్య, జీ.మల్లేశం, నాయకులు ఎం.కొమరయ్య,కే. ధర్మేందర్,సదానందం, ఈదునూరి బాబు,ప్రేమ్ కుమార్, తిరుపతి,శ్రీనివాస్,పోచం పాల్గొన్నారు.

# చాకలి ఐలమ్మ ఒక వీరవనిత

**కరీంనగర్ బ్యూరో, సెప్టెంబర్ 10, (ప్రజాజ్యోతి)**

భూ పెత్తందారులు, నైజాముల అరచకాలకు వ్యతిరేకంగా పోరాటం చేసిన వీర వనిత చిట్యాల ఐలమ్మ అని బీజేపీ నాయకులు మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు అన్నారు. కరీంనగర్ లో వీరనారి చాకలి ఐలమ్మ 40 వ వర్ధంతి వేడుకలు ఘనంగా జరిగాయి. నగరంలోని ప్రతిమ జంక్షన్ వద్ద గల ఐలమ్మ విగ్రహానికి మాజీ మేయర్ సునీల్ రావు పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. తెలంగాణ రాష్ట్రం పోరాట స్పూర్తిని స్మరించుకున్నారు. ఈ సందర్భంగా మాజీ మేయర్ సునీల్ రావు



మాట్లాడుతూ... తొలి భూ పోరాటానికి, సామాజిక అధునిక పరిణామానికి నాంది పలికిన ధైర్యశాలి అన్నారు. ఐలమ్మ వీరత్వాన్ని ప్రతి ఒక్కరు స్పూర్తిగా తీస్కోవాలని అన్నారు. భావి తరానికి ఐలమ్మ చూపిన తెగువ స్పూర్తి దాయకం అని... ఇలాంటి మహనీయులను స్పూర్తిగా తీస్కోవాలని పిలుపు నిచ్చారు. తెలంగాణ ఉద్యమ పోరాట యోధుల వర్ధంతి జయంతి లను జరుపుకుంటూ వారి స్మరించుకొవాలని పిలుపు నిచ్చారు. చాకలి ఐలమ్మ లాంటి యోధురాలిని యువత ఆదర్శంగా తీస్కోవాలని అన్నారు.

# వైద్య చికిత్స నిమిత్తం ఆర్థిక సహాయం అందజేసిన జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్ -10 (ప్రజా జ్యోతి )**



వైద్య చికిత్స నిమిత్తం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా 35 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని బుధవారం కలెక్టర్ ఛాంబర్ లో అందజేశారు. బోయినిపల్లి మండలం రత్నంపేట గ్రామానికి చెందిన ఎదురుగట్ల నాగరాజు ఉపాధి కోసం గల్ఫ్ వెళ్లగా, అక్కడ బ్రెయిన్ స్ట్రోక్, పక్షవాతం రావడంతో స్వదేశానికి తీసుకువచ్చారు. కుటుంబ ఆర్థిక పరిస్థితి బాగాలేదని, ఆయన వైద్య చికిత్స కోసం ఆర్థిక సహాయం చేయాల్సిందిగా ఆయన భార్య లావణ్య జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ను వేడుకుంది. స్పందించిన జిల్లా కలెక్టర్ వైద్య చికిత్స నిమిత్తం 35 వేల రూపాయల ఆర్థిక సహాయానికి సంబంధించిన చెక్కును నాగరాజు భార్య లావణ్య కు సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో అందజేశారు. తన భర్త వైద్య చికిత్స కోసం ఆర్థిక సహాయం అందించిన జిల్లా కలెక్టర్ కు లావణ్య కృతజ్ఞతలు తెలిపింది.

# చాకలి ఐలమ్మ 40 వ వర్ధంతి వేడుకలు



**కోనరావుపేట: సెప్టెంబర్.10(ప్రజా జ్యోతి)**

భూమికోసం భుక్తి కోసం పోరాటం చేసిన వీర వనిత చాకలి ఐలమ్మ 40 వ వర్ధంతి వేడుకలు కోనరావుపేట మండల కేంద్రంలో ఘనంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా మాట్లాడుతూ చాకలి ఐలమ్మ వీరత్వాన్ని ప్రతి మహిళ స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు వెట్టి చాకిరి విముక్తి కోసం ఎన్నో పోరాటాలు చేసిన వీర వనిత చాకలి ఐలమ్మ అని కొనియాడారు ఆమె ఆశయాలను కొనసాగించాలని వర్ధంతి సందర్భంగా ఘన నివాళు లు అర్పించారు ఇందులో రజక సంఘ0 అధ్యక్షులు జినుక కర్ణాకర్ ఉపాధ్యక్షులు పరశురాములు కార్యదర్శి వెంకటి మండల అధ్యక్షులు చెక్కపల్లి చంద్రయ్య తదితరులు ఉన్నారు

# సెప్టెంబర్ 16న జాబ్ మేళా

## . జిల్లా ఉపాధి అధికారి వై.తిరుపతిరావు.

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), సెప్టెంబర్ -10:**

జిల్లాలోని నిరుద్యోగ యువకులకు పెద్దపెల్లి జిల్లా నందు గూగుల్ పే హైరింగ్ రిక్వెస్ట్ కంపెనీలో ఉద్యోగాలు కల్పించుటకు సెప్టెంబర్ 16న మంగళవారం రోజున సమీకృత జిల్లా కలెక్టరేట్లో రూమ్ నెంబర్ 225 నందు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి వై. తిరుపతి రావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. గూగుల్ పే హైరింగ్ రిక్వెస్ట్ కంపెనీలో 20 ఫీల్డ్ సేల్స్ ఎగ్జిక్యూటివ్ పోస్ట్ లు ఖాళీలు ఉన్నాయని, ఈ పోస్టులకు బైక్, పాన్ కార్డు, ఆండ్రాయిడ్ మొబైల్ తప్పనిసరిగా ఉండాలని, పోస్టులకు ఇంటర్ , డిగ్రీ, ఉత్తీర్ణత సాధించిన వారు అర్హులని, వీరి వయస్సు 18 నుంచి 35 లోపు ఉండాలని తెలిపారు. ఆసక్తి ఉన్నవారు సెప్టెంబర్ 16న ఉదయం 11 గంటల సర్టిఫికేట్స్ జిరాక్స్ లతో సమీకృత జిల్లా కలెక్టరేట్ కు వచ్చి తమ పేరు నమోదు చేసుకోవాలని, మరిన్ని వివరాలకు 8096434123, 8985336947, 8121262441 నందు సంప్రదించాలని జిల్లా ఉపాధి అధికారి వై.తిరుపతిరావు ఆ ప్రకటనలో తెలిపారు. -

# మహనీయుల చరిత్రను బీఆర్ఎస్ ఆధ్వర్యంలో చాటి చెప్తాం

**- మహానీయులను గౌరవించని చరిత్ర కాంగ్రెస్‌దే**

**- చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా..**

**- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**



మంథని, సెప్టెంబర్ 10 (ప్రజా జ్యోతి):

మహనీయుల జయంతి, వర్ధంతి వేడుకలు బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించడంతో పాటు వారి చరిత్రను చాటి చెప్తామని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. పోరాటయోధురాలు చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా మంథనిలోని చాకలి ఐలమ్మ విగ్రహానికి మధూకర్ పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం సిద్ధించడానికి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో చాకలి ఐలమ్మ, దొడ్డి కొమురయ్య, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అందించిన రాజ్యాంగం పట్టుకుని రాష్ట్రం సాధించాడన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మహనీయులను వెలికితీస్తే ఈనాడు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత చాకలి ఐలమ్మ జయంతి వర్ధంతిని అధికారికంగా నిర్వహిస్తామని చెప్పి కనీసం విగ్రహాన్ని శుభ్రం చేయలేదన్నారు. ఈ క్రమంలో కాంగ్రెస్‌కు మహనీయులపై ఎలాంటి భావన ఉందో అర్థం అవుతుందన్నారు. దేశంలో రాష్ట్రంలో మహనీయులను గౌరవించని, వారి పోరాట స్ఫూర్తిని ముందుకు తీసుకెళ్లే ప్రయత్నం చేయని పార్టీ ఏదైనా ఉంది అంటే అది కాంగ్రెస్ పార్టీనేనని అన్నారు. మంథని నియోజకవర్గంలో మహనీయులను కనబడనీయకుండా చేసింది ఎమ్మెల్యే కుటుంబమేనని, మహనీయుల గురించి వాళ్ల వెంట ఉండేవాళ్లకు అర్థం కాకపోయినా ఈ సమాజానికి అర్థం అవుతుందని తపన పడుతున్నామని అన్నారు. ఈనాడు సోషల్ మీడియా, యూట్యూబ్‌లతో మహనీయుల చరిత్రను దాచిపెట్టాలన్నా దాగే పరిస్థితులు లేవని, సామాన్యులకు అర్థం అవుతుందన్నారు. మహనీయుల చరిత్ర తెలిసిన రోజు మీ కుర్చీలు కదలక తప్పదని ఆయన హెచ్చరించారు. జైపాల్‌రెడ్డిలాంటి నాయకుల విగ్రహాల ఏర్పాటుకు మొగ్గు చూపుతున్న ముఖ్యమంత్రికి చాకలి ఐలమ్మలాంటి పోరాటయోధురాలు విగ్రహాలు ఎందుకు పెట్టడం లేదని ప్రశ్నించారు. మంథనిలో మంథని ఎమ్మెల్యేకు చాకలి ఐలమ్మ విగ్రహన్ని పూలు వేయరని, అంబేద్కర్ విగ్రహాన్ని ముట్టుకోవడం లేదని, కేవలం ఎన్నికల సమయంలో మాత్రమే ఈ కులాలను వాడుకుంటున్నారని ఆయన ఆరోపించారు.

# ఎర్త్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్ష





కోనరావుపేట: సెప్టెంబర్ 10(ప్రజా జ్యోతి)

ఎర్త్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు వాసన్ కంటి ఆస్పత్రి వారి సహకారంతో ఉచిత కంటి పరీక్ష నిర్వహించడం జరుగుతుందని తెలిపారు కంటి సమస్యలు ఉన్న పిల్లలకు అప్ గ్రేడ్ మై క్లాస్ రూమ్ వారి సహకారంతో పిల్లలకు కంటి అద్దాలు పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు ఈ సందర్భంగా నిజామాబాద్ మాజీ సర్పంచ్ రవీందర్ మాట్లాడుతూ పిల్లలకు విద్యా కాలలు నేర్పించి ఐదు సంవత్సరాలు అయినా వారి అభివృద్ధిలో ఇంకా భాగస్వామ్యం అవుతూ వారికి ఈ కంటి క్యాంపు నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు సందర్భంగా మామిడిపల్లి ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ఈ క్యాంపు వల్ల కళ్ల సమస్యలు ఉన్న పిల్లలు చదువులో ఇంకా చురుకుగా రాణించాలని తెలియజేశారు ఎర్త్ ఫౌండేషన్ పిల్లలు జీవితంలో ఉన్నత స్థానం చేరుకునే వరకు వారి అభివృద్ధిలో ఫౌండేషన్ భాగస్వామ్యం అవుతుందని ఫౌండేషన్ సీనియర్ కోఆర్డినేటర్ రాజు తెలిపారు ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల మాజీ సర్పంచులు మరియు అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ ను పాల్గొన్నారు

# చాకలి ఐలమ్మ పోరాట పటిమ నేటికీ స్ఫూర్తిదాయకం

## సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి



కరీంనగర్ బ్యూరో, సెప్టెంబర్ 10, (ప్రజాజ్యోతి)

తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, వీరనారి చాకలి ఐలమ్మ పోరాట పటిమ నేటికీ స్ఫూర్తిదాయకమని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. చాకలి ఐలమ్మ వర్ధంతిని పురస్కరించుకుని కలెక్టరేట్ రోడ్డు చౌరస్తాలో గల ఐలమ్మ విగ్రహానికి సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, ఇతర జిల్లా శాఖల అధికారులు, వివిద కుల సంఘాల ప్రతినిధులు పూలమాలలు వేసి ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ పెత్తందారి వ్యవస్థకు వ్యతిరేకంగా చాకలి ఐలమ్మ స్ఫూర్తిదాయకమైన పోరాటం చేశారని గుర్తు చేశారు. తన హక్కుల కోసం ఎలుగెత్తి చాటిన సాహస వీరనారి ఐలమ్మ అని కొనియాడారు. చాకలి ఐలమ్మను ఆదర్శంగా తీసుకుని, ఆమె ఆశయాల సాధనకు కృషిచేయాలని పిలుపునిచ్చారు. అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే మాట్లాడుతూ అనగారిన వర్గాల హక్కుల సాధన కోసం చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శమని అన్నారు. మహిళా శక్తికి చాకలి ఐలమ్మ ఒక నిదర్శమని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి అనిల్ ప్రకాష్, రజక సంక్షేమ సంఘాల నాయకులు కొత్తకొండ రాజయ్య, రాచకొండ నరేష్, కొత్తకొండ శ్రీనివాస్, పూసాల శ్రీకాంత్, పున్నం శ్రీనివాస్, రామడుగు సంపత్, పూసాల సంపత్, జంగాలపల్లి శంకర్, గూడ లక్ష్మి, దేవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# జ్యోతిబా పూలే కూడలి సుందరీకరణకు శంఖుస్థాపన

**సుడా నిధులు 15 లక్షలతో పనులు**

**ప్రారంభించిన సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మున్సిపల్ కమీషనర్ ప్రఫుల్ దేశాయ్**

కరీంనగర్ బ్యూరో,సెప్టెంబర్ 10,(ప్రజాజ్యోతి)

శాతవాహన యూనివర్సిటీ ప్రధాన ప్రవేశం ముందు గల జ్యోతిబా పూలే కూడలి సుందరీకరణకు సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి,సుడా వైస్ చైర్మన్,మున్సిపల్ కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ బుధవారం శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ పదిహేను లక్షలు సుడా నిధులతో సుందరీకరణ పనులు ప్రారంభించామని అన్నారు. గత కాంగ్రెస్ ప్రభుత్వంలో శ్రీధర్ బాబు మంత్రిగా పూలే విగ్రహం ఏర్పాటుకు మంజూరు ఇచ్చారని విగ్రహం చుట్టూ సుందరీకరణ చేసి గౌరవించుకోవాల్సిన బాధ్యత కూడా మనపై ఉందన్నారు. కూడలి సుందరీకరణకు స్థానిక నాయకులు పూలే అభిమానులు ఎప్పటినుండో అడుగుచున్నారని అంతేకాకుండా శాతవాహన యూనివర్సిటీ ప్రధాన ద్వారం ముందు ఉందని అందుకే ఇచ్చిన హామీ మేరకు సుడా నిధులతో సుందరీకరణ పనులు చేపట్టామని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.



ఈ కార్యక్రమంలో దన్న సింగ్, గుండాటి శ్రీనివాస్ రెడ్డి,స్థానిక నాయకులు ఎండి చాంద్,మల్లికార్జున్,వరాల నర్సింగం అస్థాపురం తిరుమల,ఊరడి లత, సుతారి లచ్చన్న,నాగి అశోక్,స్వప్న,శ్రీధర్ రెడ్డి,కిరణ్ రెడ్డి, పెరుక రాజేందర్,వెంకన్న,బూర్గుపల్లి రవీందర్, పిట్టల నర్సయ్య,పిఎల్ నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గోదావరి పుష్కరాల నిర్వహణకు కార్యాచరణ సిద్ధం చేయాలి

## - జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**గోదావరి పుష్కరాల ఏర్పాట్ల సన్నద్ధత పై సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్**



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి (,ప్రజా జ్యోతి), సెప్టెంబర్-10:-

ఘనంగా గోదావరి పుష్కరాల నిర్వహణకు కార్యాచరణ సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో గోదావరి పుష్కరాల ఏర్పాట్ల సన్నద్ధత పై అదనపు కలెక్టర్లు డి.వేణు, జే.అరుణశ్రీ లతో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష 2027 సంవత్సరంలో జరిగే గోదావరి పుష్కరాలను పెద్దపల్లి జిల్లా పరిధిలో ఘనంగా చేసేందుకు పక్కా కార్యాచరణ తయారు చేయాలని కలెక్టర్ తెలిపారు. మన జిల్లాలో గోదావరి నది పుణ్య స్నానాలు ఎక్కడ జరుగుతాయి, ప్రస్తుతం అందుబాటులో ఉన్న స్నాన ఘాట్ ల సంఖ్య, నూతనంగా స్నాన ఘాట్ నిర్మాణ ప్రతిపాదనల తయారీ అంశాల పై కలెక్టర్ సమీక్షించి పలు సూచనలు చేశారు. గతంలో పెద్దపెల్లి జిల్లాలో సుందిళ్ల లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం, సమ్మక్క సారలమ్మ జాతర గోదావరిఖని, మంథని గౌతమేశ్వర ఆలయం, సమ్మక్క సారలమ్మ జాతర గోలివాడ ,ప్రాంతాలలో స్నానాల ఘాట్లతో పుష్కర స్నానాలు జరిగాయని కలెక్టర్ తెలిపారు. గోలివాడ స్నానాల ఘాట్ దెబ్బతిన్నందున నూతన ఘాట్ నిర్మాణం, గౌతమేశ్వర ఆలయం వద్ద ప్రస్తుతం ఉన్న స్నానాల ఘాట్ కు అదనంగా మరో ఘాట్ సురబండేశ్వర స్వామి ఆలయం వద్ద నిర్మించడానికి ప్రతిపాదనలు తయారు చేయాలని అన్నారు. గత పుష్కరాల సమయంలో వచ్చిన భక్తుల సంఖ్య, పెరిగిన జనాభాకు అనుగుణంగా ప్రస్తుత సంవత్సరం మన జిల్లాలో ఎంత మంది పుణ్యస్నానాలు ఆచరిస్తారో అంచనా వేస్తూ దానికి తగిన విధంగా ఏర్పాట్లు చేయాలని అన్నారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈవో నరేందర్, గోదావరిఖని ఏసిపి రమేష్, పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి.గంగయ్య, దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ సుప్రియ, సంబంధిత అధికారులు ,తదితరులు పాల్గోన్నారు.